మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# గ్రామాలాభివృద్ధే ధ్యేయం...

- బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**వంగూరు, ఆగష్టు 27 ప్రభాతవార్త:** గ్రామాలను అభివృద్ధి పరిచి ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడమే ధ్యేయమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. వంగూరు మండలం చాకలి గుడిసెల గ్రామానికి ఎన్నో ఏళ్లుగా రహదారి లేక ప్రయాణానికి ఎంతో ఇబ్బంది పడుతున్న ప్రజల కళ మంగళవారం బీటీ రోడ్డు పనుల నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శంకుస్థాపన చేయడంతో నెరవేరింది. వర్షకాలం వచ్చిందంటే గ్రామానికి రాకపోకలు నిలిచిపోయి ఎన్నో అవస్థలు పడుతూ మమ్మల్ని ఆదుకునే నాధుడే లేడా అని ప్రశ్నార్థకంగా మిగిలేవారు. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ రూ.3.15 కోట్లతో హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారి నుంచి చాకలి గుడిసెల వరకు బీటీ రోడ్డును నిర్మించేందుకు నిధులను మంజూరు చేసి శంకుస్థాపన చేయడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పండిత్‌రావు, పంచాయతీ రాజ్ డీఈ చంద్రకళ, తహసీల్దార్ కిరణ్మై, ఏఈ మణిపాల్‌నాయక్, ఎంపీడీఓ విజయ్‌భాస్కర్, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు క్యామ మల్లయ్య, జైపాల్, వెంకటయ్య, రవి తదితరులు ఉన్నారు.



బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

# శాంతి భద్రతలపై దృష్టి పెట్టండి..

- ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా ఉండాలి
- పండగలను శాంతియుతంగా జరుపుకుందాం:జిల్లా ఎస్పీ జానకి

**చిన్నచింతకుంట,ఆగష్టు 27 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ జానకి తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో పోలీసులు స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. రాబోయే వినాయకచవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు శాంతి సమావేశాలను నిర్వహించాలన్నారు. మండలంలోని అఖిలపక్ష నేతలు, అన్నిమతాల పెద్దలతో సమావేశం - మిగతా4లో..



మొక్క నాటుతున్న ఎస్పీ జానకి

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**ఆత్మకూర్ ఆగష్టు 27 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ గిరిధర్ మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ గిరిధర్ మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న సైబర్ నేరాలపై మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్య పరచాలని ఆయన సిఐ శివకుమార్‌ను ఎస్సైని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు - మిగతా4లో..



మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి గిరిధర్



# మిల్లర్ల గుండెల్లో రైల్లు..

- ఎఫ్‌సీఐకి బియ్యం ఇవ్వడంలో మిల్లర్ల నిర్లక్ష్యం
- ఈనెల 15వరకు గడువు విధించిన కలెక్టర్
- గడువు ముగియడంతో అక్రమార్కుల్లో ఆందోళన
- రీసైక్లింగ్ చేసి బయటపడేందుకు నానా ప్రయత్నాలు
- చక్రం తిప్పుతున్న కొందరు డీలర్లు



| మహబూబ్‌నగర్ జిల్లాలో మిల్లర్లకు కేటాయించిన ధాన్యం (మెట్రిక్ టన్నుల్లో) | వానాకాలం | యాసంగి |
|---|---|---|
| 2022-23 | 1,39,330 | 1,34,115 |
| 2023-24 | 67,513 | 52,346 |

| తిరిగి చెల్లించాల్సిన సీఎంఆర్ ధాన్యం (క్వింటాళ్లల్లో) | వానాకాలం | యాసంగి |
|---|---|---|
| 2022-23 | 93,704 | 91,198 |
| 2023'-24 | 45353 | 35,522 |

| మంగళవారం నాటికి సీఎంఆర్ పెండింగ్ శాతం | వానకాలం | యాసంగి |
|---|---|---|
| 2022-23 | 0 | 72 |
| 2023-24 | 31 | 59 |

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 27, ప్రభాతవార్త:** సీఎంఆర్ సకాలంలో డెలివరీ చేయని మిల్లర్ల గుండెల్లో రైల్లు పరుగెడుతున్నాయి. గత నెల 23న మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి ఆగస్టు 15మిల్లర్లకు డెడ్‌లైన్ విధించారు. 2023-24 వానాకాలం 69శాతం డెలివరీ చేయగా 2023-24 యాసంగి కేవలం 41శాతం డెలివరీ చేయడం గమనార్హం. ఈక్రమంలో కలెక్టర్ సమీక్షించి అక్రమార్కులపై సీరియస్ అయ్యారు. డెడ్‌లైన్‌లోగా సీఎంఆర్ చెల్లించకపోతే లైసెన్స్ రద్దు చేయనున్నట్లు హెచ్చరించారు. అయితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చాలా వరకు రైస్‌మిల్లులు తమ మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని బియ్యంగా మార్చి ఇప్పటికే ఇతర రాష్ట్రాలకు సైతం అమ్ముకున్నట్లు తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలో రీసైక్లింగ్ ప్రక్రియతో బయట పడేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

**మహబూబ్‌నగర్ జిల్లాలో..**

జిల్లాలో వానాకాలంలో 72మిల్లులు, యాసంగిలో 36మిల్లులకు ప్రభుత్వం ధాన్యం కేటాయించింది. ఇందులో భాగంగా వానకాలానికి సంబంధించి 11 మిల్లులకు 21535.200మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించగా అందుకు గానూ ప్రభుత్వానికి 14428.584 క్వింటాళ్ల బియ్యం అందివ్వాల్సి ఉన్నది. అయితే రా రైస్ బాయిల్డ్ రైస్ కలిపి 8046క్వింటాళ్ల ధాన్యం మాత్రమే సరఫరా చేశారు. 6381టన్నుల ధాన్యం ఇంకా అందివ్వాల్సి ఉన్నది. 53 రా మిల్లులకు 45,578మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించగా అందుకుగానూ 30805.314టన్నుల ధాన్యం ఇవ్వాల్సి ఉనన్నది. ఇలా మొత్తంగా 2023-24 వానాకాలానికి సంబంధించి 67,513మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేటాయించినందుకు 45,353టన్నుల ధాన్యం తిరిగి ఇవ్వాల్సి ఉన్నది. అయితే ఇప్పటికీ 31,285 టన్నుల బియ్యం డెలివరీ చేయగా 14067టన్నుల ధాన్యం డెలివరీ చేయాల్సి ఉన్నది.

- 2024-24 యాసంగికి సంబంధించి 52343మెట్రిక్ టన్నుల ధాన్యం కేటాయించగా అందుకుగానూ 35522 టన్నెల ధాన్యం తిరిగి ఇవ్వాల్సి ఉన్న ది. మొత్తంగా మంగళవారం వరకు 14732టన్నుల ధాన్యం చెల్లించగా ఇంకా 20790 టన్నుల ధాన్యం బ్యా లెన్స్ ఉన్నట్లు అధికారులు చెబుతు న్నారు.కేవలం 41శాతం మాత్రమే సీఎంఆర్ డెలివరీ చేయడం గమనార్హం.

**వనపర్తి జిల్లాలో..**

వనపర్తి జిల్లాలో సీఎంఆర్ కేటాయింపుల్లో పెద్ద ఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయి. గతేడాది వానాకాలం రైతుల నుంచి 1.91లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మొత్తం 82మిల్లులకు సీఎంఆర్ కింద అప్పగించింది. ఇందుకుగానూ మిల్లర్లు 1.28లక్షల టన్నుల సీఎంఆర్ తిరిగి ఇవ్వాల్సి ఉన్నది. ఇప్పటివరకు 23వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని అందజేయడం గమనార్హం. ఇంకా లక్షకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంది. ఇదిలా ఉండగా ప్రభుత్వం మిల్లుల సామర్థ్యం ప్రకారం ఏ మిల్లుకు ఎంత కేటాయించాలని ఆ లెక్క ప్రకారమే ధాన్యం ఇస్తుంది. ఈక్రమంలో జిల్లాలోని నాలుగు మిల్లుల నుంచి శ్రీరంగాపురం మండలంలోని ఓ రైస్ మిల్లుకు 7వేల500లకు పైగా మెట్రిక్ టనుల ధాన్యాన్ని బదిలీ చేస్తూ గత నెలలో ఉత్తర్వులు వెలువడడం పెద్ద ఎత్తున ఆరోపణలకు దారితీసింది. అయితే సదరు మిల్లు యజమాని గతంలో సీఎంఆర్ సకాలంలో ఇవ్వనందుకు డిఫాల్టర్‌గా పెట్టిన యజమానికి చెందిన కుటుంబ సభ్యులదే కావడం మరింత అనుమానాలకు దారితీసింది.

### డీలర్ల మాయాజాలం

**ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు అప్పజెప్పి బియ్యాన్ని రేషన్ కింద అందజేస్తుంది. మహబూబ్‌నగర్ జిల్లాలో డీలర్లు చక్రం తిప్పుతున్నారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్, జడ్చర్ల కేంద్రంలోని కొందరు డీలర్లు జీరో దందా నిర్వహిస్తున్నట్లు తెలుస్తున్నది. రేషన్ లబ్ధిదారుల నుంచి ప్రభుత్వం సరఫరా చేసే బియ్యాన్ని రూ.8-నుంచి రూ.10కి కొనుగోలు మిల్లర్లకు, ఇతర రాష్ట్రాలకు,రూ.20నుంచి 25వరకు విక్రయిస్తున్నారు. అయితే ప్రభుత్వం రేషన్ ద్వారా దొడ్డుబియ్యం సరఫరా చేస్తుండడంతో వాటిని పాలిష్ చేసి సన్నబియ్యంగా మారుస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.**



రైస్ మిల్లులో నిల్వ ఉన్న దాన్యం (ఫైల్)

# ఘనంగా శ్రీశ్రీశ్రీ జములమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం

- శ్రీశ్రీశ్రీ జములమ్మ అమ్మ వారికి పట్టువస్త్రాలు
- సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు
- ఆలయ కమిటీ చైర్మన్, ఈవో, వేద బ్రాహ్మణులు
- పూర్ణకుంభంతో ఎమ్మెల్యే దంపతులకు ఘనస్వాగతం

**గద్వాల ప్రతినిధి ఆగష్టు 27 ప్రభాతవార్త :** శ్రీజమదాగ్ని సమేత శ్రీశ్రీశ్రీ జములమ్మ అమ్మవారి కళ్యాణోత్సవము ప్రత్యేక పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే దంపతులు హాజయ్యారు. గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు శ్రీశ్రీశ్రీ జములమ్మ పరశురాముడు స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ జమదగ్ని జమేత శ్రీశ్రీశ్రీ జములమ్మ అమ్మ కళ్యాణోత్సవము సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి, కృష్ణ మోహన్ రెడ్డి లు అమ్మవారికి సాంప్రదాయం ప్రకారం పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణ మోహన్ రెడ్డి వేద పండితులు చే సాంప్రదాయబద్ధంగా శ్రావణమాసం చివరి మంగళవారం పురస్కరించుకొని పచ్చటి పందిరిలో లోక జనని జమదగ్ని సమేత శ్రీజమలమ్మ అమ్మ వారి కళ్యాణోత్సవము కళ్యాణం కమనీయంగా మంగళ వాయిద్యాలతోనిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే దంపతులను ఆలయ ఛైర్మన్, ఈఓ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నడిగడ్డ ఇలవేల్పు అయిన శ్రీశ్రీశ్రీ జమలమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో 4వ వార్షికోత్సవంలో గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.జములమ్మ అమ్మవారి దర్శించుకోవడానికి ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తమ మొక్కలను తీర్చుకోవడానికి తమ్మవారిని దర్శించుకోవడానికి ప్రతి సంవత్సరం జనవరి నుండి జూన్ వరకు ఈ జములమ్మ అమ్మ వారిని దర్శించుకుని విచ్చేస్తుంటారు వారికి అన్ని సౌకర్యాలను కల్పిస్తూ భవిష్యత్తులో జములమ్మ అమ్మవారి పుణ్యక్షేత్రంగా ఏర్పడే విధంగా కృషి చేస్తామని తెలిపారు. జాతరకు, కళ్యాణోత్సవము వచ్చే భక్తులకు అన్ని వసతులను కల్పించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం, నడిగడ్డ ప్రాంతంలో రైతులకు సకాలంలో వర్షాలు పడాలని, రైతుల పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రావాలని, రైతు అభివృద్ధి చెందాలని, వ్యాపార వ్యవహార, విద్యా, వైద్య రంగాలలో కూడా సి.ఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నారు. అదేవిధంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, నిండు నూరేళ్ల జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారు. దేవాలయ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్ పర్సన్ గాయత్రి సతీష్, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, సత్య రెడ్డి, జి. వేణుగోపాల్, ఆలయం కమిటీ డైరెక్టర్స్ అభిలాష్, ఓం ప్రకాష్, నాయకులు గోవిందు, భగరీథ వంశీ ధర్మ నాయుడు, శంకర్, వీరేష్, మౌలాలి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జమ్ములమ్మ కల్యాణ మహోత్సవంలో పాల్గొని ఎమ్మెల్యే దంపతులు



అక్రమణకు గురైన చెరువుకట్ట

# అలుగును మింగేశారు..

- చెరువు కట్టను తొలగించి.. ప్లాట్లు మార్చి..
- ఆక్రమణకు గురైన అమిస్తాపూర్ బోడమోని చెరువు

- మిగతా 4లో..

# పోచమ్మతల్లి దీవించమ్మా...

- ఘనంగా బోనాల పండుగ
- భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్,అభిమన్యురెడ్డి



ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పూజలు

**జడ్చర్ల, ఆగస్టు 27, ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మ కాలనీలోని పోచమ్మ బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం జడ్చర్ల పట్టణంతోపాటు చుట్ట పక్కల గ్రామాల భక్తులు ఉదయం నుంచే అమ్మవారికి బోనం తయారు చేసి భక్తి శ్రద్ధలతో సమర్పించారు. బంధువులను పిలుచుకొని బోనాలు ఘనంగా నిర్వహించడంతో బాదేపల్లిలో పండుగ వాతావారణం నెలకొన్నది. బోనాల వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, దొండ్లపల్లి ఎంపీటీసీ, బీఆర్ఎస్ యువనేత అభిమన్యురెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవకమిటీ అధ్యక్షుడు ఎస్ శివప్రసాద్,గౌరవాధ్యక్షుడు కుమారస్వామి,కావలి నర్సింహులు,పిట్టల మురళి,కౌన్సిలర్లు కావలి శ్రీశైలమ్మ, కోట్లప్రశాంత్‌రెడ్డి,నందకిషోర్, ఉమాశంకర్ గౌడ్, రమేశ్, నాయకులు అంజిబాబు, జీనురాల సత్యం, ఎల్ఐసీ రాము పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అభిమన్యురెడ్డి

## మెరుగైన వైద్యమందించడమే

# ప్రభుత్వ లక్ష్యం

- మెరుగైన పారదర్శకమైన వైద్య సేవలు అందించాలి...
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి...
- డెంగ్యూ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- వటవర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ

**నాగర్‌కర్నూల్ జిల్లా, ఆగష్టు 27 ప్రభాతవార్త:** ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టంగా కృషి చేస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ అమ్రాబాద్ మండలం వటవర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఔట్ పేషెంట్ రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇన్‌పేషెంట్ బెడ్స్, తదితర వాటిని పరిశీలించారు. ప్రతి రోజు ఎంత మంది రోగులు ఆరోగ్య కేంద్రానికి వస్తారు, ఎలా వైద్యం అందిస్తారు, ఎన్ని శాంపిల్స్‌ను పరీక్షలకు పంపిస్తారు అనే వివరాలను సంబంధిత మెడికల్ అధికారులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. వైద్యం కోసం వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో అలసత్వం ప్రదర్శించవద్దని, వారితో మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోగుల అవసరాలకు సరిపడ మందులు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. ఆయా విభాగాల వారీగా అందిస్తున్న వైద్య సేవల పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఫీవర్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సదుపాయాల గురించి వాకబు చేశారు. రక్త శాంపిల్స్ సేకరించి వాటిని పరీక్షించిన అనంతరం రోగులకు అందిస్తున్న రిపోర్టులు సబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆన్‌లైన్ పద్దతిలో నిర్వహిస్తున్న ఓపీ రిజిస్ట్రేషన్ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు. డెంగ్యూ కేసులపై కలెక్టర్ ఆరా తీశారు. ఎన్ని -మిగతా4లో..



ఆసుపత్రిలో వైద్యాధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

## మన్యంకొండలో భజనమండలి సభ్యులకు ఘనసన్మానం

**దేవరకద్ర,ఆగస్టు 27 ప్రభాతవార్త:** మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం భజనమండలి సభ్యులకు ఘనంగా సన్మానించారు.శ్రావణమాసం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా 24 గంటల పాటు అఖండ భజన చేసిన కోటకద్ర,ఒగులా యపల్లి భజన మండలి సభ్యులకు దేవ స్థానం తరపున ఈ సన్మానం చేశారు. అఖండభజన ముగింపు సందర్భంగా స్వామివారి సన్నిదిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే వారికి స్వామి వారి ప్రసాదాన్ని కూడ వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు,ప్రధాన పూజారులు రాజేష్, నరసింహ్మాయ్య,పర్యవేక్షకుడు నిత్యానంద చారి,సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భజనమండలి సభ్యులకు ప్రసాదాన్ని అందజేస్తున్న చైర్మెన్

## బదిలీపై వెళ్తున్న ఏఈఓకు సన్మానం

**వీపనగండ్ల ఆగస్టు 27 ప్రభాతవార్త :** వ్యవసాయ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఏఈఓ శివ బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి డాక్టర్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడూ సూచనలు సలహాలు అందిస్తున్న ఏఈఓల సేవలు మరువలేని వని ఆయన అన్నారు. మంగళవారం బదిలీపై చిన్నంబావి మండలంలోని కొప్పునూరు గ్రామానికి వెళుతున్న ఏఈఓ శివకు సన్మానించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ గోపాల్‌దిన్నే, గోవర్ధనగిరి ,రంగవరం గ్రామాల ప్రజలకు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఏడు సంవత్సరాలుగా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడంలో శివ చూపించిన చొరవ అభినందనీయమని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఈఓలు ,విజయ్ కుమార్ గౌడ్, మోహన్ రెడ్డి, రజిత, మహేష్, నరేష్‌లు తదితరులు పాల్గొన్నారు.



ఏఈఓను సన్మానిస్తున్న వ్యవసాయ అధికారులు

## మాంసం వ్యర్థాల సేకరణకు టెండర్ల షురూ..

**జడ్చర్ల మున్సిపాలిటీలో 31వరకు దరఖాస్తుకు అవకాశం, వచ్చేనెల 2న వేలంపాట**

**జడ్చర్ల,ఆగస్టు 27 ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని మాంసం వ్యర్థాల సేకరణకు సంబంధించి టెండర్ల ప్రక్రియను ప్రారంభించారు. 2024,25 సంవత్సరానికి గాను జడ్చర్ల మున్సిపాలిటీలో మటన్, చికెన్, చేపల వ్యర్థాలను తీసుకునేందుకు మున్సిపల్ చట్టం 2019 ప్రకారం వేలం ప్రక్రియ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. వేలంలో పాల్గొనేవారు దరఖాస్తు రుసుము రూ. 15 వేలు చెల్లించాలని, ఈ సొమ్ము తిరిగి ఇవ్వబడదని, దరఖాస్తుకు ఈనెల 31 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేయదలచిన వారు జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 31 వరకు ఉదయం 10 గం.ల నుంచి సాయంత్రం 5 గం.ల వరకు తమ ఆధార్‌కార్డు పాన్‌కార్డు పాస్‌పోర్టు సైజ్‌తో పాటు వివరాలతో దరఖాస్తు రుసుము రెండు లక్షలు చెల్లించి రశీదు పొందాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారందరూ వచ్చే సెప్టెంబర్ 2న జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో జరిగే వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు.

## ఓటర్ జాబితా సవరణపై ఫిర్యాదు...

**వెల్దండ, ఆగస్టు 27 ప్రభాతవార్త:**వెల్దండ మండలం రాచూర్ గ్రామంలో 2019 సం॥లో రూపొందించిన ఓటర్ జాబితా అస్తవ్యస్తంగా తయారు చేసినందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శి పద్మకు గ్రామస్తులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో ఓటర్ జాబితాలో భాగస్వాములైన అధికారులు, అనధికార వ్యక్తుల అలసత్వం కారణంగా గత ఐదు సంవత్సరాలుగా గ్రామస్తులు ప్రజాస్వామ్య ఫలితాలు పొందడంలో విఫలమయ్యారన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత ప్రజలు గ్రామంలో ఎదురయ్యే సమస్యలు, వార్డు సభ్యులకు తెలుపడంలో విఫలమయ్యారన్నారు. గ్రామంలోని ఒక ప్రాంత ఓట్లు అన్ని వార్డు సభ్యులకు విస్తరించడం వల్ల రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో రూపొందించిన అశాస్త్రీయ ఓటర్ జాబితా పునరావృతం కాకుండా వార్డుల వారిగా ఓటరు జాబితాతయారులో బాధ్యతగా వ్యవహరించి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు సురేష్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్‌గౌడ్,శివశంకర్, అనిల్‌కుమార్, కిష్టయ్య, పాపయ్య, వెంకటయ్య, జంగయ్య తదితరులు ఉన్నారు.



కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

## రైతుల సమస్యలు పరిష్కరించేందుకే రైతు నేస్తం...

**వెల్దండ, ఆగస్టు 27 ప్రభాతవార్త:**రైతుల సమస్యలను పరిష్కరించేందుకై ప్రతి మంగళవారం క్లస్టర్ పరిధిలోని రాచూర్ గ్రామంలో రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి సలహాలు, సూచనలు అందిస్తామని మండల ఏఓ శోభారాణి అన్నారు. మండలంలోని రాచూర్ గ్రామంలో మంగళవారం రైతు వేదికలో రైతు నేస్తం సమావేశంలో జిల్లా అధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అనంతరం రైతులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ పంటల సస్యరక్షణపై రైతులకు సలహాలు అందించారు. అదే విధంగా రైతు రుణమాఫీపై కుటుంబ సభ్యుల వివరాలు లేని వాటిని ఏ విధంగా నమోదు చేసుకోవాలనే అధికారుల నుంచి శిక్షణ తీసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు గణేష్, సురేష్‌తో పాటు రైతులు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మండల ఏఓ శోభారాణి

## ఒప్పంద అధ్యాపకులను తక్షణమే క్రమబద్దీకరించాలి

**పీయూ ఒప్పంద సంఘం నాయకులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 27 ప్రభాతవార్త :** ఒప్పంద అధ్యాపక సంఘం నాయకులు తమను క్రమబద్దీకరించాలని కోరుతూ పాలమూరు యూనివర్సిటీలో పరిపాలన భవనంలో రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డికి మంగళవారం వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ త్వరలో యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్స్‌ను నియమిస్తామన్నారని, దానిని స్వాగతిస్తున్నామని,అదేవిధంగా ఒప్పంద అధ్యాపకుల సేవలను క్రమబద్దీకరించకుండా రిక్రూట్‌మెంట్ చేస్తామని చెప్పడం శోచనీయమన్నారు. గత ఇరవై సంవత్సరాలకు పైగా చాలీచాలని జీతంతో పని చేస్తున్నామని,గత తెరాసప్రభుత్వం యూనివర్సిటీ ఒప్పందఅధ్యాపకులను విస్మరించిందని,అదేబాటలో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు పూర్తియిన మమ్ములను విస్మరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో 12 యూనివర్సిటీలలో పనిచేస్తున్న 1445మందిని ఎలాంటి తాత్సారం చేయకుండా క్రమబద్దీకరించాలన్నారు. కార్యక్రమంలో డా.రవికుమార్,డా.అర్జున్‌కుమార్,డా.భూమయ్య, సుదర్శన్‌రెడ్డి, డా. ప్రభాకర్‌రెడ్డి, డా.వెంకటేష్, డా.ఈశ్వర్,డా.రవికాంత్, డా.శిలాస్, డా.రవిందర్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.



రిజిస్ట్రార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## మృతుడి కుటుంబానికి చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయం

**కల్వకుర్తిరూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన రామస్వామి మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం సమకూర్చారు. ఈ సందర్భంగా రైతు సమితి గ్రామ అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ వట్టెపు కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ కడల సంతోష మల్లేష్‌లతో పాటు పలువురు నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు వట్టెపు కిశోర్, నరేష్, తిరుపతయ్య, మల్లేష్, రాములు, శ్రీశైలం, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న గ్రామస్తులు

# అడ్మిషన్‌ల సంఖ్య పెంచాలి



మొక్కనాటి నీళ్లు పోస్తున్న వెంకటేశ్వర్లు, సదాశివయ్య, అధ్యాపకులు



ఓపెన్ యూనివర్సిటీని సందర్శించిన అడిషనల్ కంట్రోలర్

**జడ్చర్ల టౌన్,ఆగస్టు 27 ప్రభాతవార్త :** జడ్చర్లలోని డా.బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ అండ్ పిజి కళాశాలలో ఉన్న డా.బి. ఆర్ అంబేద్కర్ ఓఎం యూనివర్సిటీ అధ్యయన కేంద్రాన్ని మంగళవారం ఓపెన్ యూనివర్సిటీ పరీక్షల విభాగం అడిషనల్ కంట్రోలర్ డా. వెంకటేశ్వర్లు సందర్శించారు. వారితో పాటు ప్రొ॥ పల్లవి, దయాకర్ కూడా ఉన్నారు. వీరిని అధ్యయన కేంద్రం సమన్వయకర్త డా.సదాశివయ్య పర్యావరణ హిత బొకేలతో స్వాగతం పలికారు. అనంతరం వారు అధ్యయన కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అడ్మిషన్ ప్రస్తుత స్థితిని అడిగి తెలుసుకున్నారు. వెంకటేశ్వర్లు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఓపెన్ యూనివర్సిటీ అనేది గ్రామీణ ప్రాంత ప్రజలు, యువతీ, యువకులకు ఉన్నత విద్యను అభ్యసించలేని వారికి చెంతకే దూరవిద్య ద్వారా విద్యనందజేయాలని ముందుకెళ్తుందన్నారు. రెగ్యులర్ డిగ్రీలకు ఏ మాత్రం తీసిపోకుండా విషయ పరిజ్ఞానాన్ని అందించడంలోనూ, ఉద్యోగ, ఉపాధి కల్పనలోను, శిక్షణా నైపుణ్య సాధనలోను వెనుకంజ వేయలేదని పేర్కొన్నారు. ఇలాంటి అద్భుతమైన అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు. చిన్న చిన్న ఉద్యోగాల్లో చేరిన వారు కూడా ఉన్నత విద్యను అభ్యసించి ప్రమోషన్‌లు పొందవచ్చని తెలిపారు. ఛాయస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ పద్ధతి ద్వారా విద్యార్థులకు నచ్చిన సబ్జెక్టులను ఎంచుకునే పద్ధతి ఓపెన్ యూనివర్సిటీలో ఉందన్నారు. డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో డైరెక్టర్ ప్రొ॥ పల్లవి మాట్లాడుతూ అంబేద్కర్ ఓఎం యూనివర్సిటీలో జూమ్, యూ ట్యూబ్‌ల ద్వారా కూడా విద్యను బోధిస్తూ యువతకు మరింత చేరువైందని పేర్కొన్నారు. ఓపెన్ యూనివర్సిటీలో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ఈ ఓపెన్ యూనివర్సిటీలో సాంఘిక శాస్త్రాలు, సైన్స్ విభాగాలు, సైకాలజీ, కామర్స్ లాంటి విభాగాలు ఉన్నాయన్నారు. పుస్తకాలు ఇంటికే పంపుతూ విద్యను పంచుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 104 డిగ్రీ కళాశాలలో ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రాలు ఉన్నాయన్నారు. బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను, తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను సందర్శించి మొక్కనాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ డా. సదాశివయ్య, జూనియర్ అసిస్టెంట్ నరసింహులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**ఓపెన్ యూనివర్సిటీ ద్వారా మీ ఇంటి గడపకే విద్య**

**డా.బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ**

**అడిషనల్ కంట్రోలర్ డా.వి. వెంకటేశ్వర్లు**

## భక్త జన సందోహం మధ్య రథోత్సవం

**- ఎస్ఐని సన్మానించిన ఆలయ చైర్మన్**

**వంగూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త:**భక్త జనసందోహం మధ్య డప్పు మేళాల, వేద పండితుల మంత్రోచ్ఛరణలతో రథోత్సవ కార్యక్రమాన్ని కన్నుల విందుగా నిర్వహించారు. వంగూరు మండల కేంద్రంలోని శ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు గత 3 రోజులుగా ప్రశాంతంగా కొనసాగాయి. 4వ రోజు మంగళవారం రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు గోవిందనామస్మరణ, శ్రీ గెల్వలాంబ మాత నినాదాలతో రథోత్సవాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు. పోటా పోటీన ప్రజలు తమ వైపే నెగ్గాలని ఆనందోత్సవంతో రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ఎస్ఐ మహేందర్‌కు ఘన సన్మానం**

గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐ మహేందర్‌ల ఆధ్వర్యంలో గట్టిబందోబస్తును నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో భక్తులతో కలిసి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని బందోబస్తు నిర్వహించిన ఎస్ఐ మహేందర్‌తో పాటు పోలీస్ శాఖ సిబ్బందిని ఆలయ చైర్మన్ వెంకటస్వామి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు తదితరులు ఉన్నారు.



రథోత్సవాన్ని లాగుతున్న భక్తులు

## రైతుబిడ్డ వెంకటేష్‌కు డాక్టరేట్

**ఓయూ నుంచి పట్టా పొందిన పియు అధ్యాపకుడు అభినందించిన అధ్యాపక బృందం**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 27 ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీలో కామర్స్ విభాగంలో గత దశాబ్ద కాలానికి పైగా అధ్యాపకునిగా పని చేస్తున్న వెంకటేష్ మద్దెని ఓయూ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈయన తల్లిదండ్రులు చంద్రకళ కురుమూర్తి, రైతు కూలీలు, పెర్కివీడు గ్రామం, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వాళ్లు. నిరుపేద వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వెంకటేష్ టెన్త్, ఇంటర్, డిగ్రీ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో, పిజీ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. ఈయన 2018లో సెట్‌లో అర్హత సాధించడం ద్వారా ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్‌డి అడ్మిషన్ పొందారు. సీనియర్ ప్రొఫెసర్ అప్పారావు పర్యవేక్షణలో మహబూబ్‌నగర్ జిల్లాలో పంటల భీమా పథకాల పట్ల రైతుల అవగాహన ఎంపిక చేసిన పబ్లిక్, ప్రైవేట్ కంపెనీలపై తులనాత్మక అధ్యయనం అనే అంశంపై పిహెచ్‌డి పూర్తి చేశారు. ఈయన చేసిన పరిశోధన పత్రాలు పలు జాతీయ అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పత్ర సమర్పణ చేసి, ఉత్తమ పరిశోధక పత్రం ఎంపికయ్యాయి. అచల భారత అకౌంటింగ్ నిర్వహణ సంస్థకు పాలకమండలి సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డి పరిశోధనలో యూనివర్సిటీకి మంచి పేరు తేవాలని, వెంకటేష్‌ని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. చంద్రకిరణ్, విభాగాధిపతి డా. రాజకుమార్, అధ్యాపకులు డా. అనురాధ, సురేష్, డా.రవికుమార్, డా. అర్జున్‌కుమార్, డా.భూమయ్య, డా. ప్రభాకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సిద్దారామగౌడ్, డా. ఈశ్వర్, డా.రవికాంత్, డా.రవిందర్‌రెడ్డి, డా.శిలాస్, డా. శ్రీనివాసులు, వెంకటేష్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ తన ఉన్నతికి కారణమైన తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, గురువులకు, తోటి అధ్యాపకులు అందరికి ధన్యవాదాలు తెలిపారు.



వెంకటేష్‌ని అభినందిస్తున్న అధ్యాపక బృందం

## సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాస్తారోకో

**ఆత్మకూర్ ఆగస్టు 27 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఆత్మకూరు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించిన అనంతరం గాంధీ చౌరస్తాలో రాస్తారోకోను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాఘవ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ సమస్యల పరిష్కారంతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిస్కరించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. మొత్తం నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పేరుకుపోయి విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని విద్యార్థులకు కనీస సౌకర్యాలు అయినటువంటి బాత్రూం టాయిలెట్స్ వంటి సమస్యలు పరిష్కరించడంలో కూడా ప్రభుత్వం ఘోరంగా విఫలమవుతుందని ఆయన తీవ్ర స్థాయిలో దశమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రీయంబర్స్మెంట్ పథకాన్ని తక్షణమే పునరుద్ధరింపజేసి నిధులను విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థుల జీవితాలు ఆగమ్యగోచరంగా మారే పరిస్థితి నెలకొంటుందని ఆయన అన్నారు. ఆత్మకూరు ప్రభుత్వం జూనియర్ కళాశాలలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నియోజకవర్గ శాసనసభ్యులు తక్షణమే పరిష్కారించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకు ముందుగా జూనియర్ కళాశాల నుండి పట్టణంలోని గాంధీ చౌరస్తా వరకు విద్యార్థులు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్, వెంకట్ తదితరులతో పాటుగా పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఆత్మకూరులోని గాంధీ చౌరస్తాలో
ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిస్తున్న దృశ్యం

## పుటాన్ దొడ్డిలో ఆహ్లాదంగా సాగిన భజన పోటీలు

**ఇటిక్యాల ఆగస్టు 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పుటాన్ దొడ్డి గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని గ్రామ యాదవ కమ్యూనిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి శ్రీకృష్ణ దేవాలయంలో భజన పోటీలు నిర్వహించగా ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుండి అనంతరం జిల్లా కర్నూలు జిల్లా అలాగే జోగులాంబ గద్వాల జిల్లా నుండి వివిధ ప్రాంతాల భజన మండలి కమిటీ టీములు పోటీలో 12 పాల్గొనగా రాగం, తాళం, పల్లవి వంటి హోరాహోరీగా పోటీలో తలపడగా ఇందులో ఇటిక్యాల మండలం ధర్మవరం గ్రామానికి చెందిన భవాని శంకరి భజన మండలి టీము మొదటి విజేతగా ఎంపికైంది. జడ్జిమెంట్ ఆధారంగా గెలుపొందిన మొదటి విజేత జట్టుకు దాత అదే గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ భజన పోటీలో గెలుపొందిన ధర్మవరం భవాని శంకరి భజన మండలి టీం సభ్యులకు 20 వేల రూపాయల బహుమతిని అందజేశారు. భజన పోటీలను సోమవారం రాత్రి 11 గంటలకు ప్రారంభించి పాల్గొన్న భజన మండలి టీం సభ్యులకు ఒక్కో టీంకు 25 నిమిషాలు కేటాయించగా 12 టీములు పాల్గొనడంతో తెల్లవారుజాము వరకు భజన పోటీలు కొనసాగినట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గ్రామంలోని శ్రీకృష్ణ దేవాలయంలో భజన పోటీలు ఏర్పాటు చేయగా గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు.



బహుమతిని అందజేస్తున్న వెంకటేష్ యాదవ్

## అర్హులైన ప్రతి రైతుకు ఆంక్షలు లేకుండా రూ.2లక్షలు రుణమాఫీ చేయాలి

**నారాయణపేట టౌన్,ఆగస్టు 27 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పింది. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని అచల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం దామరగిద్ద మండల కేంద్రంలో ఎబిఐ బ్యాంకు ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని అచల భారత ప్రగతిశీల రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండ నర్సిములు రైతు సంఘం జిల్లా నాయకులు తాయప్ప హాజరై కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన రెండు లక్షల రుణమాఫీ ఏదైతే ఉందో అది ప్రతి రైతుకు కూడా ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. ఈ రోజు బ్యాంకు ముందు ధర్నా చేయడం జరిగిందన్నారు. చిన్న చిన్న పొరపాట్లు ఆధార్, ఓటరు ఐడి, రేషన్‌కార్డు ఇలా పేర్లలో తప్పులున్నాయని రైతులకు బ్యాంకులో రుణం ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం దీని దృష్టిలో ఉంచుకుని వారికి రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఓటరు ఐడి కార్డుతో సంబంధం లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు కూలీ సంఘం తరపున రాష్ట్ర వ్యాప్తంగా కూడా ముందు ముందు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి మధు, పిడిఎస్‌యు మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్, పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి బాల్‌రాజు, పివైఎల్ నాయకులు రాజు, అజయ్, రమేష్, రైతులు అక్బర్‌పాషా, అనంతమ్మ, కిష్టప్ప, గొల్ల చిన్న లక్ష్మప్ప, అహ్మద్ సాబ్ ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్‌కు సన్మానం



బదిలీపై వెళ్తున్న అదనపు కలెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్,ఆగస్టు 27 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ నారాయణపేట జిల్లా నుండి హైదరాబాద్‌కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా మంగళవారం సన్మాన కార్యక్రమంలో భాగంగా మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ జిల్లాకు అందించిన సేవలు, జిల్లా అభివృద్ధికి చేసిన కృషికి వారిని అభినందించారు. వారు పని చేసిన ఈ రెండేళ్లలో ఎమ్మెల్సీ ఎన్నికలు, శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో వారి పాత్ర ఎంతో కీలకంగా ఉన్నదని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

## పాము కాటుతో రైతు మృతి...

**వంగూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త:**వంగూరు మండలం మిట్టసదగోడు గ్రామానికి చెందిన మేకల చిన్నయ్య (32) యువ రైతు వ్యవసాయ పొలంలో పనులు నిర్వహిస్తుండగా పాము కాటుకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న భార్య రజిత హుటాహుటిన చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఆమె తెలిపారు. మృతుడకి కుమార్తె చందన, కుమారుడు వరుణ్‌తేజ్ ఉన్నారు. యువ రైతు మృతి చెందడంతో కుటుంబ పోషణ ఎలా అని మృతుడి భార్య రజిత రోధనలు పలువురిని కంటతడి పెట్టించాయి. పాము కాటుతో మేకల చిన్నయ్య మృతి చెందడంతో గ్రామంలో విషాధ చాయలు అలుముకున్నాయి.

## 23.6 ఫీట్లకు చేరిన కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం

**దేవరకద్ర,ఆగస్టు 27 ప్రభాతవార్త:** భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం మంగళవారం నాటికి 23.6 ఫీట్లకు చేరింది.దీంతో ప్రాజెక్టుకు జలకళ సంతరించుకొంది. కోయిల్‌సాగర్‌ను చూడటానికి వివిద ప్రాంతాలనుండి పర్యాటకులు రావడం ప్రారంభమైంది.జూరాల నుండి కృష్ణాజలాలను కోయిల్‌సాగర్‌లోకి తరలింపు కొనసాగుతుంది.ప్రాజెక్టునుండి ఆయకట్టుకు కుడి,ఎడమ కాలువల ద్వారా నీటిసరఫరాను కూడ ప్రారంభించారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థామత 32.5 ఫీట్లు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక





విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**మక్తల్,ఆగస్టు 27 ప్రభాతవార్త :** పట్టణంలోని లిటిల్ ఏంజిల్స్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్పీడ్ సైక్లింగ్ పోటీలను నిర్వహించి, ప్రతిభ కనబర్చిన విద్యార్థులను రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక చేశారు. ఈ పోటీల్లో ప్రథమస్థానం పొందిన అనిత, ద్వితీయ స్థానం పొందిన జయలలిత సెప్టెంబర్ 13 నుండి 15 వరకు నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా పోటీలలో పాల్గొంటారని నారాయణపేట సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అనిత, జయలలితలను పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జగదీష్, ప్రిన్సిపల్ మహబూబ్ అలీ, పీఈటి దామోదర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడా ర్యాలీని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న పిఈటి గోపాలం

**మక్తల్,ఆగస్టు 27 ప్రభాతవార్త :** మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా ప్రతిఏటా ఆగస్టు 29న జరుపుకునే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఈనెల 29న మక్తల్ పట్టణంలో నిర్వహించే క్రీడా ర్యాలీకి క్రీడాకారులు, క్రీడాభిమానులు, విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు తాన్‌సింగ్, కార్యదర్శి బి.గోపాలం పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ క్రీడాదినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం 7.30గం.లకు మక్తల్ మినిస్టేడియం గ్రౌండ్ నుండి పట్టణ ప్రధాన వీధుల గుండా క్రీడల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించుటకు క్రీడార్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ర్యాలీ అనంతరం జాతీయస్థాయి క్రీడాకారులకు, క్రీడాపాఠశాలకు ఎంపికైన బాల బాలికలను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో పీఈటీలు అమ్రేష్, దామోదర్, రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీకృష్ణ జన్మాష్టమి

◆ ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు ◆ పలుచోట్ల అలరించిన ఉట్టికొట్టే కార్యక్రమం



చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగష్టు26 ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. శ్రీకృష్ణ ఆలయాల్లో ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి భగవద్గీతను పఠించారు. గోపిక రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు అలరించారు. చిన్నికృష్ణుని, గోపికలు కోలాట కార్యక్రమాలు అలరించాయి. మహబూబ్ నగర్‌లోని పద్మావతి కాలనీ శ్రీకీష్ణ ఆలయం వద్ద భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బాదేపల్లి పట్టణంలో సోమవారం శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాల శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు గోపికలు, కృష్ణుని వేషధారణ వేసుకుని అందరిని ఆకట్టుకున్నారు. సరస్వతి శిశు మందిర్ పాఠశాల అధ్యక్షురాలు పద్మలీల మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన విద్యనందిస్తున్న సరస్వతి శిశు మందిర్ మన సంస్కృతి సంప్రదాయాలు విలువలు సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో కృషి చేస్తున్నారు. శ్రీకృష్ణుడు గోపికల వేషధారణతో ఊరేగింపు విద్యార్థులచే ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షురాలు పద్మలీల, గంధం జ్యోతి, పాఠశాల కార్యదర్శి నోముల కృష్ణ, కనకప్ప, సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, సంస్కార భారతి ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు బహుమతులు ప్రధానం చేశారు. విద్యానగర్ కాలనీలో సంతోషిమాతా దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్ని కృష్ణుడికి పంచామృతాభిషేకం ప్రత్యేకపూజ, శ్రీకృష్ణుడికి డోలారోహణ, శ్రీకృష్ణ తులాభారం నిర్వహించారు. సంస్కార భారతీయ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రం బహుమతులు ప్రధానం చేశారు.

**బిజినేపల్లి, ఆగష్టు26 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గంగారం, వట్టెం, వడ్డెమాన్, ఖానాపూర్, పాలెంగ్రామాల్లో శ్రీకృష్ణునికి అభిషేకాలు, పంచామృతాలు, విశేషపూజలు, గీతాపారాయణం, కుంకుమార్చనలు నిర్వహించారు. కొన్నిచోట్లఅర్ధచాతుర్మాస్య వ్రతాన్ని నిర్వహించారు. ప్రధాన అర్చకులు మాట్లాడుతూధర్మాన్ని కాపాడటానికి, రాక్షసులను సంహరించడానికి, మానవాళికిమార్గనిర్దేశం చేయడానికి శ్రీకృష్ణుడుజన్మించాడని చెప్పారు. ఆయన ఒక అద్భుతం అని ఆయన ఒక యోధుడు, ఒకరాజు, ఒకజ్ఞాని, అదీ, ఇదీ అని చెప్పడానికి వీలులేని భగవంతుడు ఆయన అన్నారు. సర్వమూ ఆయనే అయినప్పుడు ఆయన గురించి ప్రత్యేకంగా చెప్పేది ఏమి ఉండదని, చిలిపి చేష్టలు, హాస్యం భక్తి శ్రద్ధలకు బాగా ప్రసిద్ధి చెందాడు కృష్ణుడు అన్నారు. చిన్నారులు, గోపికల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆలయాల వద్ద సాయంత్రం ఉట్లుకొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా గ్రామాలఆలయ కమి టిసభ్యులు, గ్రామస్తులుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.







శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

**ఆత్మకూర్ ఆగష్టు 26 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతో పాటుగా మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం రోజు కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఎంవి రామన్ పాఠశాలలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను పురస్కరిం చుకొని విద్యార్థిని విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన "టువంటి ఉట్టిత కొట్టే కార్యక్రమంలో యువకులు పెద్ద ఎత్తన్న పాల్గొని ఉట్ల పండుగ జరుపుకున్నారు. అంతకుముందుగా ఎన్‌వి రామన్ పాఠశాల ఆవరణలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ ఎంవీ శ్రీధర్ గౌడ్ ప్రారంభించగాయువకులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**అమరచింత ఆగష్టు 26 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా పట్టణంలో పలువురు చిన్నారులకు శ్రీ కృష్ణ వేషాధా రణాలు పట్టణ ప్రజలను ఆకర్షించారు. యాదవులు పట్టణంలో బాణాసంచా కాలుస్తూ శ్రీఆంజనేయస్వామి దేవాలయం దగ్గర ఏర్పాటుచేసి ఉట్ల కార్యక్ర మం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్ల కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

**చిన్నచింతకుంట, ఆగష్టు26 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలలోని స్థానిక ఆలయాలలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంలోని స్థానిక అభయాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉట్లు కొట్టే కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. స్థానిక ఆలయంలో భజన కీర్తనల నడుమ ఉట్లు కొట్టే కార్యక్రమం వద్దకు గొల్ల యాదవులు పాల్గొన్నారు. స్థానిక ఎస్సై శేఖర్ ఉట్టి కొట్టే తాడును లాగారు. ఆయా గ్రామాల్లోని స్థానిక దేవాలయాల ముందు ఉట్టికొట్టే కార్యక్రమం భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. అనంతరం ఆలయంలో శ్రీకృష్ణుని డోలారోహణ కార్యక్రమం వేద పండితులు భక్తి శ్రద్ధలతో జరిపారు. చిన్నారులు గోపికల వేషధారణతో కోలాటాలు, నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణష్టామి సందర్భంగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేర్ ఆగష్టు 26 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణ కేంద్రంలో త్రైత సిద్ధాంతము ఆధ్వర్యంలో శ్రీ కృష్ణష్టమి వేడుకలను వారి ఆహ్వానం మేరకు పాల్గొని పల్లకి సేవలో పాల్గొనడం జరిగింది, మానవ సేవనే మాధవసేవగా భక్తి తత్వంతో ప్రజా సంక్షేమం సంస్కృతిక కార్యక్రమాలు ఎంతో గానుదోహదపడతాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. రాజేంద్రప్రసాద్ యాదవ్ కొనియాడారు, యావత్తు ప్రజానీకానికి శ్రీ కృష్ణష్టమి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, , శ్రీ రంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, రాంపురం సహదేవుడు, రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**భూత్పూర్, ఆగష్టు26, ప్రభాతవార్త:** శ్రీకృష్ణ జన్మదినం సందర్భంగా సోమవారం భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాలలో కృష్ణాష్టమి వేడుకలు ఆయా గ్రామాలు, పట్టణాలలో స్థానికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల వద్ద సందడి నెలకొంది. బాలబాలికలు గోపికాకృష్ణుల వేషధారణలతో చూపరులను అలరించారు. ఆలయాల వద్ద ఉట్లు ఏర్పాటు చేసి ఉట్లు కొట్టారు. పట్టణ కేంద్రంలోని అంజనేయస్వామి ఆలయం వద్ద, అమిస్తాపూర్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద జనసందోహం కన్పించింది. పలు చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు ఉట్లు కొట్టి కృష్ణాష్టమి సంబరాలు నిర్వహించారు.







శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన చిన్నారులు



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం



ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# పెద్దగుట్టకు శ్రావణ శోభ

◆ నిత్యం వేలాదిగా తరలివస్తున్న భక్తులు
◆ ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం
◆ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి వెల్లడి



ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న కాల్వ రాంరెడ్డి

**జడ్చర్ల, ఆగష్టు 26, ప్రభాతవార్త:** జడ్చర్లలోని పెద్దగుట్టపై స్వయంభూగా వెలసిన రంగనాయక స్వామి ఆలయానికి శ్రావణ శోభ సంతరించుకున్నది. నిత్యం వేలాదిగా భక్తులు తరలివస్తూ స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. శ్రావణమాసం సందర్భంగా ఏటా ప్రత్యేక పూజలు నిర్వహించడం, పెద్ద ఎత్తు జాతర ఏర్పాటు చేయడం ఇక్క ఆనవాయితీ. ఈక్రమంలో శ్రావణ మాసంలోనే పెద్ద ఎత్తున జరిగే జాతరకు ఉమ్మడిజిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి తమ మొక్కులు చెల్లించుకుంటారు.

**భక్తులకు ఇబ్బందులు రానీయ్యం : ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి**

ఉత్సవాల్లో భాగంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సోమవారం పెద్దగుట్టపైకి చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాల్వ రాంరెడ్డి ఎమ్మెల్యేకు స్వాగతం పలికి సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంగనాయకస్వామి ఆలయానికి ఏండ్ల చరిత్ర ఉందని, ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి భక్తులకు ఇబ్బందులుకలుగకుండా చూస్తామన్నారు. అత్యంత పురాతన దేవాలయాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. అలాగే గంగాపురం చెన్నకేశవస్వామి, ఊర్కొండ అంజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలోనే కమిటీ ఏర్పాటు చేసి కమిటీ ద్వారా ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం జడ్చర్లకు చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు.





# వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**నారాయణపేట టౌన్, ఆగష్టు 26 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, కార్ల అద్దాకుల బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని, తొందరపాటు తనంతో వాహనాలు నడిపిరోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అ లాగే చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వ రాదని మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, మితిమీరిన వేగంతో వాహ నాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపే సమయంలో తగిన పత్రాలు కలిగి ఉండాలని కోరారు. వాహనాలకు నంబర్ ప్లేటు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు.

# బతికుండగానే చంపేశారు..

◆ భూమిలేని వ్యక్తికి భూమి హక్కు కల్పించారు..
◆ ధరణి పోర్టల్ భాగోతాలు ఇన్నీ అన్నీ కావు..
◆ తమకు న్యాయం చేయాలని కోరుతున్న బాధితులు

**వీపనగండ్ల, ఆగష్టు26, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చిన తర్వాత భూముల హక్కుల రికార్డుల్లో అనేక మార్పులు, చేర్పులు జరిగాయి. దీంతో ఎవరి భూమి ఎవరి పేరు ఉందో, ఎవరి పేరుపై మారుతుంతో, అసైన్డ్ ఎప్పుడు పట్టాగా మారుతుందో, మన భూమి మన పేరున ఉంటుందో లేదో అనే సందేహాలు ఎక్కువయ్యాయి. భూయజమానులు తమ సర్వే నెంబర్లు ఎక్కడ ఉన్నాయో భూములు ఎక్కడ దున్నుకుంటున్నామో యజమానులకు భూ హక్కుల విషయాలు తెలియకుండానే పోయిందని చెప్పవచ్చు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో ఈ ధరణి వెబ్సైట్ ద్వారా వచ్చినటువంటి భూ రికార్డుల మార్పులతో ఒకసారి పరిశీలన చేసే వీటి ద్వారా రెవెన్యూ అధికారులకు పంచభక్షాలుగా మారిందని చెప్పవచ్చు.



వీపనగండ్ల రెవెన్యూ కార్యాలయం

– చిన్నంబావి మండలం వెలగొండ గ్రామానికి చెందిన భూమి పట్టాదారు మహిళ పేరు నుంచి తొలగించి ఇతరుల పేర్లు మార్చేందుకు సదరు మహిళ బతికున్నంగానే చనిపోయినట్లు డెత్ సర్టిఫికేట్ సృష్టించి భూమిని మార్చారు. అయినా ఆ భూమి లావుని పట్టా ఉన్న భూమి వంశదారులకు హక్కుగా వస్తుంది తప్ప ప్రస్తుత చట్టం ద్వారా అందులో వేరే వాళ్ల పేరును నమోదు చేయడానికి వీలు ఉండదు. అలాంటిది అధికారులు తప్పుడు డెత్ సర్టిఫికేట్ ఇచ్చి అందులో పేరు నమోదు చేశారు.

– మండలంలోని బొల్లారం గ్రామంలో కొన్నేండ్ల కిందట భూములు కొందరి వ్యక్తుల నుంచి కొనుగోలు చేసుకున్నారు. ఈ కొనుగోలు ద్వారా అప్పుడు జరుగుతున్న రిజిస్ట్రేషన్ల ప్రకారం భూమి అప్పటి పాసుబుక్కులలో రికార్డుల్లోకి వచ్చింది. అయితే ప్రస్తుత ధరణ వెబ్‌సైట్ వచ్చిన ద్వారా అప్పుడు ఎవరైతే అమ్మిన యజమానులు ఉంటారో వారు భూపట్టదారులుగా తిరిగి మళ్లీ రికార్డుల్లోకి వచ్చారు. కొనుగోలు చేసినటువంటి వ్యక్తులు కొనుగోలు చేసినప్పటి నుంచి రికార్డులో ఉన్న వారు తొలిగిపోయారు. భూములు మాత్రం కొనుగోలు చేసినటువంటి వ్యక్తుల చేతుల్లోనే ఉన్నాయి కాస్తులోనూ ఉండి భూమిని అనుభవిస్తున్నారు. అయితే ఇదేమిటని వారు కొనుగోలు చేసినటువంటి డాక్యుమెంట్లను తీసుకొని రెవెన్యూ అధికారుల దగ్గరికి వస్తే అవి చూసి మీరు కోర్టుకు వెళ్లండి అని సమాధానం ఇస్తున్నట్లు కొనుగోలు చేసిన రైతులు వాపోతున్నారు.

– రంగవరం గ్రామ శివారులోని భూమి బెక్కెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ద్వారా మూడు ఎకరాల భూమిని ముగ్గురు అన్నదమ్ములు కొనుగోలు చేస్తే ఇద్దరికి ఎకరా ఎకరా చొప్పున పట్టాదారులుగా భూ రికార్డుల్లో నమోదు చేశారు. ఇంకో వ్యక్తికి ఎకరా భూమిని ఏమీ సంబంధం లేనటువంటి అడ్రస్ లేనటువంటి వ్యక్తి పేరు ఆ సర్వే నెంబర్లు రికార్డుల్లో వెబ్సైట్ ద్వారా పేరు నమోదు చేశారు. ఈ పేరులో ఆధార్ కార్డు కానీ అతని ఊరు కానీ అతని తండ్రి పేరు గాని లేవు. తప్పు జరిగిందని నాలుగు సంవత్సరాల నుంచి వీపనగండ్ల రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగినా ఏం ఫలితం లేకపోయింది. రెవెన్యూ అధికారులు మారుతున్నారు. తప్పా సమస్య మాత్రం పరిష్కారం కావడం. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ కాల్లరిగేలా తిరిగినా ఫలితం దక్కలేదు. సదరు వ్యక్తి పేరును తొలగించడానికి కొత్తగా ఆప్షన్ వస్తే తప్ప తొలగించలేమని రెవెన్యూ అధికారులు చెపుతున్నారని బాధితులు వాపోతున్నారు.

– బొల్లారం గ్రామానికి సంబంధించి పక్కపక్కనే ఉన్న సర్వే నెంబర్లు పట్టదారునికి తెలియకుండానే పక్క భూమిని పట్టా చేయించుకోవడం, తప్పుడు సాక్షాలు పెట్టి పట్టా చేసుకున్నారని, పట్టాదారుడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఎవరైతే పట్టా చేయించుకున్నాడో సదరు వ్యక్తిపై అప్పటి కలెక్టర్ ఫిర్యాదుతో వీపనగండ్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడం జరిగింది. కానీ పట్టాదారునికి మాత్రం భూమి మార్పిడి చేయలేరు. దానికి కూడా ధరణిలో ఆప్షన్ కావాలని, అలాగే అధికారులు ఆపారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ధరణి వెబ్‌సైట్ ద్వారా అనేక రకాల లొసుగులు వెలుగులోకి వచ్చినా లబ్ధిదారులు రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు పెట్టుకున్నా సమస్యలుమాత్రం ఆర్డీఓ కార్యాలయంలోనే పెండింగ్‌లో ఉన్నాయి తప్పా సమస్య పరిష్కారం లభించడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుబంధు, బీమా లాంటి పథకాలుసైతం లబ్ధిదారులకు కాకుండా అక్రమార్కులకే చెందుతున్నాయని బాధితులు చెబుతున్నారు. ఎన్నికల ముందే ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని రద్దుచేసి మార్పులు – చేర్పులను చేసి భూమాతా గా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని భూముల వ్యవహారాలకు సంబంధించి సామాన్య రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# చెక్‌డ్యామ్‌కు జలకళ

**చిన్నచింతకుంట, ఆగష్టు 26 ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలుకు చెక్‌డ్యాం జలకళను సంతరించుకున్నాయి. మండలంలోని పల్లమర్రి, నెల్లికొండి, ఎదులాపూర్, చిన్నచింతకుంట, మద్దూరు, అల్లిపూర్ గ్రామాల సమీపంలోని ఊకచెట్టు వాగుపై నిర్మించిన చెక్‌డ్యాంలో వరదనీరు చేరుకోవడంతో అలుగు పారుతూ చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. చెక్ డ్యాంలోకి వరద నీరు రావడంతో సమీపంలోని వ్యవసాయ బోర్లలో భూగర్భ జలాలు పెరిగాయని రైతన్నలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.



జలకళతో చెక్‌డ్యాం

## హైదరాబాద్‌లో హైడ్రా సరే
# మక్తల్ చెరువుల సంగతేంటి..?

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవాలన్నారు. 111 జిఓను కొనసాగించాలని తొందరపాటు నిర్ణయాలతో వేరొకరిని బలి పశువులకు చేయొద్దన్నారు.

**హామీల సంగతేంటి..?:** ఎన్నికలకు ముందు చెప్పి రూ. 4 వేల పెన్షన్ ఇస్తామంటే ప్రజలు ఓట్లేశారు. మహిళలకు రూ. 2500 అన్నారు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ. 4 వేలు భరోసా ఇవ్వలేదు. అరకొరగా హామీలు అమలు చేశారు, సంబరాలు అంటున్నారు. రైతు రుణమాఫీ పూర్తయిందని అనడం పచ్చి మోసం, దగా రాష్ట్రం అప్పుల పాలైందని నాటకాలు అడుతున్నారని అన్నారు. దమ్ముంటే మహిళలకు రూ. 2500 ఇవ్వాలని, పెన్షన్ రూ. 4 వేలు ఇవ్వాలని పెళ్లి చేసుకుంటే తులం బంగారం అన్నారు ఎప్పుడు ఇస్తారని, డిగ్రీ, కళాశాల అమ్మాయిలకు స్కూటీలు ఎక్కడ? ఒక్కో ఏడాది ఒక్కో హామీ నెరవేరుస్తారా ఏంటి అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని, ఇసుక, మట్టి దందాలపై మక్తల్లో జరిగినంత ఇసుక దందా, మట్టి దందా ఎక్కడ జరగదేమో, పొలాలు, చెరువుల్లోనిఒండ్రుమట్టిని తరలిస్తుంటేప్రభుత్వం ఎలా అనుమతులు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# గత పాలకులు జడ్చర్లను పట్టించుకోలే..

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపాలిటీలోఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, ఎక్కడ చూసినా వాళ్ల అనుచరులు దౌర్జన్యాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. వంద పడకల ఆసుపత్రిని వర్షపునీరు నిలిచే చోట నిర్మించారని, ఆసుపత్రిలో కూడా సిబ్బంది కొరత ఉందన్నారు. తొందరలోనే వైద్యారోగ్య శాఖ మంత్రిని కలిసి కావలసిన సిబ్బందిని నియమించే విధంగా కృషి చేస్తానని అన్నారు. మున్సిపాలిటీకి కావలసినవి ఒక్కొక్కటిగా సమకూర్చుకుంటూ జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధి గతంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు.

# శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

సందర్భంగా ప్రతిరోజూ పోలీస్ నిఘా పెంచాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలనిసూచించారు. సిబ్బంది, అధికారులు అందరు విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు చాలా జరుగుతున్నాయని, నేరగాళ్లు అమాయకులైన ప్రజలకు మాయమాటలు చెప్పి రకరకాలుగా నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. కాబట్టి అధికారులందరూ తమ జ్యూరిడిక్షన్ పరిధిలోని గ్రామాల్లో సైబర్ నేరాలపై అవగాహనా సదస్సులు నిర్వహించాలని ఆదేశాలిచ్చారు. మొబైల్ దొంగతనాలు చాలా అవుతున్నాయని, మొబైల్ పోయిన వెంటనే ప్రజలకు సీఈఐఆర్ పోర్టల్‌లో లాగిన్ అయ్యి తమ వివరాలను పొందుపరచాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డిసిఆర్‌బి డీఎస్పీ రమణారెడ్డి, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుదర్శన్, సిఐ/ ఇన్స్‌పెక్టర్, ఎస్సైలు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తీసుకురావాలి

**కొత్తకోట ఆగష్టు 26 ప్రభాతవార్త:** వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తీసుకురావాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్యదర్శి సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కొత్తకోట మండలంలోని పాలెం, కనిమెట్ట, కొత్తకోట గ్రామాలలో వ్యవసాయ కూలీల సమాచార సేకరణలో భాగంగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం కూలీలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూలీలు పద్మ, భారతి, అరుణ, దేవేంద్రమ్మ, లక్ష్మి, రాములమ్మ, దేవేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.